ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 08.09.2024 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. మన దేశంలో మూడు రోజులపాటు పర్యటించేందుకు అబూ దాబీ యువరాజు Sheikh Khaled bin Mohamed bin Zayed Al Nahyan ఈ సాయంత్రం న్యూ ఢిల్లీ చేరుకున్నారు.
2. త్రివిధ దళాలకు చెందిన మేజర్ జనరల్ అంత కంటే ఎక్కువ ర్యాంక్ ఉన్నతాధికారులకు తొలిసారిగా రేపటి నుంచి సన్నద్ధత సమీక్షా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.
3. దేశంలో 2030 యూత్ ఒలంపిక్స్, 2036 సమ్మర్ ఒలంపిక్స్ నిర్వహించేందుకు బిడ్ దాఖలు చేయనున్నట్లు యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ తెలిపారు.
4. పారిస్ పారాలింపిక్స్ 2024 ఈ రాత్రి ముగియనున్నాయి. భారత క్రీడాకారులు రికార్డ్ స్థాయిలో ఏడు బంగారు పతకాలతో సహా ఇరవై తొమ్మిది పతకాలు గెలుచుకున్నారు.

**EVE CROWN PRINCE- VISIT**

మన దేశంలో మూడు రోజుల పాటు పర్యటించేందుకు అబూ దాబీ యువరాజు Sheikh Khaled bin Mohamed bin Zayed Al Nahyan ఈ సాయంత్రం న్యూ ఢిల్లీ చేరుకున్నారు. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ విమానాశ్రయంలో ఆయనకు లాంచన పూర్వకంగా ఘన స్వాగతం పలికారు . యువరాజు వెంట అనేక మంది యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మంత్రులు ఒక వాణిజ్య ప్రతినిధి బృందం కూడా ఉన్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీని రేపు ఆయన కలుసుకొని ద్వైపాక్షిక సహకారానికి సంబంధించిన అనేక అంశాల పైన చర్చలు జరుపుతారు . షేక్ ఖాలిద్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముని కూడా కలుసుకుంటారు. మహాత్మా గాంధీకి రాజ్ ఘాట్ లో ఆయన నివాళి అర్పిస్తారు. సౌదీ అరేబియాలో రెండు రోజుల పాటు పర్యటించేందుకు మన విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జయశంకర్ ఈరోజు రియాద్ చేరుకున్నారు . తన పర్యటన సందర్భంగా ఆయన తొలి భారత గల్ఫ్ సహకార సమితి విదేశాంగ మంత్రుల సమావేశానికి హాజరవుతారు. జి.సి.సి సభ్య దేశాల విదేశాంగ మంత్రులతో ఆయన ద్వైపాక్షిక సమావేశాలు కూడా జరుపనున్నారు. తన విదేశీ పర్యటనలో రెండవ భాగంలో డాక్టర్ జయశంకర్ మంగళవారం నాడు జర్మనీకి వెళ్లి రెండు రోజులు బెర్లిన్ లో గడుపుతారు. అనంతరం ఈనెల 12వ తేదీ నుంచి స్విట్జర్లాండ్ లోని జెనీవాకు

ఆయన వెళ్లనున్నారు.
NSD

## DEFENCE-CORE PROGRAMME

త్రివిధ దళాల అధికారులకు సమీకృత రక్షణ సిబ్బంది కేంద్ర కార్యాలయం రేపటి నుంచి ఢిల్లీలో ఒక ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది . తొలి సంయుక్త  సన్నద్ధత సమీక్ష మూల్యాంకన కార్యక్రమంలో మేజర్ జనరల్ అంతకంటే ఎక్కువ ర్యాంక్ కల ఉన్నత అధికారులు   పాల్గొంటారు. ఐదు రోజులే ఈ ఓరియంటేషన్ కార్యక్రమాన్ని త్రివిధ దళాలు మేజర్ జనరల్ స్థాయి అధికారుల కోసం రూపొందించారు రక్షణ మంత్రిత్వ శాఖ విదేశీ వ్యవహారాలు హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖల అధికారులతో పాటు త్రివిధ దళాలకు చెందిన మేజర్ జనరల్ అంతకు మించిన స్థాయి అధికారులు  పాల్గొంటారు. వ్యూహాత్మక ప్రణాళిక రచన భవిష్యత్తులో వచ్చే ముప్పులు సవాళ్లు ఘర్షణలను ముందుగానే ఊహించి    సంసిద్ధం  కావడం పైన ఈ కార్యక్రమంలో అనేక అంశాలను ప్రస్తావించి శిక్షణ ఇస్తారు.
NSD

## EVE ISTS CONFERENCE

మన దేశంలో అవయవ మార్పిడి శస్త్ర చికిత్సలకు సంబంధించిన వివిధ సవాళ్ల గురించి అవగాహన కల్పించి వాటిని అధిగమించేందుకు భారత ట్రాన్స్ ప్లాంట్ సర్జన్ల సంఘం న్యూఢిల్లీలోని అఖిల భారత వైద్య   విజ్ఞానాల సంస్థ ఎయిమ్స్ లో రెండు రోజుల సదస్సు   నిర్వహించింది.  ఈరోజు ముగిసిన ఈ సదస్సు ఉద్దేశం వివిధ విభాగాలకు చెందిన ట్రాన్స్ ప్లాంట్ సర్జన్ల మధ్య భాగస్వామ్య సహకారాన్ని పెంపొందించి ఈ రంగంలో సుశిక్షితులైన సర్జన్ల కొరతను పరిష్కరించేందుకు మార్గాలు అన్వేషించడం. జనరల్ సర్జన్లను ట్రాన్స్ ప్లాంట్ సర్జరీ లోకి ప్రవేశ పెట్టేందుకు అవసరమైన సమగ్ర శిక్షణ అందించాలని భారత ట్రాన్స్ప్లాంట్ సొసైటీ యోచిస్తోంది. అవయవాలను వెలికితీయడం నుంచి వాటిని మార్పిడి చేయడం వరకు తమ ప్రాథమిక విధులు నిర్వహిస్తూనే వారు శిక్షణ పొందే లాగా కార్యక్రమాలు రూపొందించాలన్నది లక్ష్యం . సర్జికల్ రంగంలో ఉన్న మార్పులను అర్థం చేసుకునే విధంగా ప్రభుత్వ సంస్థలకు తాము సహాయం అందించాలని కూడా సొసైటీ భావిస్తుంది. వివిధ రాష్ట్రాల ఆర్గాన్ టిష్యూ ట్రాన్స్ ప్లాంట్ సంస్థల మధ్య వైద్య కళాశాలలు రామ సెంటర్ల మధ్య సహకారాన్ని పెంపొందించి ఒక నెట్వర్క్ అభివృద్ధిపరిచి సర్జన్లకు శిక్షణ ఇచ్చి సునిశితమైన అవయవ వెలికితీత ప్రక్రియలను అమలు చేయాలని సొసైటీ కేమ్స్ సర్జరీ విభాగంలో ప్రొఫెసర్ వీకే బన్సల్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అవయవ మార్పిడి శాస్త్ర చికిత్సలను పెంచాలని ప్రతి శస్త్ర చికిత్సకు సుశిక్షితులైన డాక్టర్లు అందుబాటులో ఉండేలా చూడాలని తమ భావిస్తున్నామని ఆయన చెప్పారు.

NSD

**EVE BIHAR TRAIN:**
న్యూఢిల్లీ నుంచి ఇస్లాంపూర్ వెళుతున్న మగధ  ఎక్స్ ప్రెస్ రైలులో తొమ్మిది భోగీలు ఇంజన్ నుంచి వేరు పడిపోవడంతో రైలు ప్రయాణికులు భారీ ప్రమాదాన్ని తృటిలో తప్పించుకున్నారు     . బీహార్ లోని బక్సర్ జిల్లాలో ఈ ఉదయం 11 గంటలకు ఈ సంఘటన జరిగింది. రఘునాథపూర్ స్టేషన్ వద్ద రెండు భోగీల మధ్య ఉన్న లంకె తెగిపోవడంతో తొమ్మిది బోగీలు ఇంజన్ నుంచి వేరుపడ్డాయని మూడు గంటల పాటు ఈ బోగీలు పట్టాలపైనే ఉండిపోయాయని తూర్పు మధ్య రైల్వే పౌర సంబంధాల అధికారి తెలియజేశారు. అయితే బక్సర్ దానాపూర్ రైలు మార్గంలో ఈ రైలు భోగీలను మళ్లీ ఇంజన్ కు జతపరిచిన తర్వాత రైలు, ప్రయాణాన్ని తిరిగి ప్రారంభించిందని ఆ మార్గంలో ఇతర రైలు సేవలు పునరుద్ధరించామని ఆయన చెప్పారు.
NSD

**SPORTS:**
దేశంలో 2030 యూత్ ఒలంపిక్స్, 2036 సమ్మర్ ఒలంపిక్స్ నిర్వహించేందుకు బిడ్ దాఖలు చేయనున్నట్లు యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ తెలిపారు. న్యూఢిల్లీలో 44వ ఒలంపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియా జనరల్ అసెంబ్లీని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు, 2014-15 లో సుమారు 143 మిలియన్ డాలర్లుగా ఉన్న క్రీడా బడ్జెట్ ను ప్రస్తుతం 470 మిలియన్ డాలర్లకు పెంచినట్లు చెప్పారు. తద్వారా ఆసియా క్రీడలలో 107 పతకాలు, ఆసియా పారా గేమ్స్ లో 111 పతకాలు సాధించినట్లు మంత్రి తెలిపారు.
NSD

**BAL PURASKAR:**
2025 సంవత్సరపు ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్  అవార్డుల కోసం నామినేషన్లు సమర్పించడానికి చివరి తేది  ఈనెల 15. ఈ అవార్డుల ప్రదానోత్సవాన్ని  ప్రతి సంవత్సరం జనవరిలో మహిళా , శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్వహిస్తుంది. ఈ సంవత్సరం డిసెంబర్ 26న వీర్ బల్ దివాస్ సందర్భంగా  ఈ అవార్డులను ప్రకటిస్తారు. పిల్లల శక్తి  సామర్థ్యాలు , సంకల్పం, ఉత్సాహాన్ని  గుర్తించి ప్రోత్సహించేందుకు  ఈ అవార్డులను అందజేస్తారు. రాష్ట్రీయ పురస్కార్ అధికారిక వెబ్‌సైట్‌లో 5 సంవత్సరాల కంటే ఎక్కువ  వయస్సు నుంచి 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు ఈ నామినేషన్లు దాఖలు చేయవచ్చు.
NSD

**WEATHER:**

తెలంగాణాలో రానున్న 72 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింగది. పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికను జారీ చేసింది. మహబూబూబాబాద్, ఖమ్మం జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఆదిలాబాద్, కొమరమ్ భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల,జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. హైదరాబాద్ లో ఓ మాదిరి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఇదిలా ఉండగా, నగరంలో కొన్ని చోట్ల ఈ మధ్యాహ్నం భారీగా వర్షం కురిసింది.

NSD

**ASHWINI VAISHNAW**

సాంకేతిక పరిజ్ఞానం కృత్రిమ మేధస్సు రంగంలో అత్యంత ప్రభావశీలురైన వ్యక్తుల జాబితాలో సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవును టైం పత్రిక పేర్కొంద. Shapers అనే విభాగంలో అశ్విని వైష్ణ వ్ ను ప్రభావశీలులలో ఒకరిగా టైం పత్రిక పేర్కొంది . ఆయన నాయకత్వంలో రానున్న ఐదేళ్లలో సెమీ కండక్టర్ తయారీ రంగంలో భారత్ 5 అగ్రగామి దేశాల్లో ఒకటి కానున్నదని పత్రికలో పేర్కొన్నారు. అత్యాధునిక కృత్రిమ మేధస్సు వ్యవస్థలో కీలక విడి భాగమైన సెమీ కండక్టర్ల తయారీ కోసం ఇప్పటికే అనేక ఫ్యాక్టరీలు నిర్మించారని కూడా టైం పత్రిక పేర్కొంది.

NSD

**ASIA CUP HOCKEY**

ఏషియా కప్ హాకీ పోటీలో ఈరోజు క్రితంసారి ఛాంపియన్ భారత జట్టు చైనాను మూడు సున్నాగోల్స్ తేడాతో ఓడించింది ఆటలో మొదటి 45 నిమిషాల్లో సుఖ జీత సింగ్ ఉదంసింగ్ అభిషేక్ మూడు గోల్స్ చేశారు రేపు జరిగే మ్యాచ్లో భారత్ జపాన్ తో తలపడుతుంది.

NSD

**PARIS PARALYMPICS**

ప్యారిస్ లో 2024 పారా ఒలింపిక్ క్రీడలు ఈ రాత్రికి ముగియనున్నాయి ఈ క్రీడలను భారత క్రీడాకారులు చారిత్రాత్మకమైన మైలురాయిగా జరుపుకొనున్నారు ఇంతవరకు మునుపెన్నడు లేని సంఖ్యలో మన క్రీడాకారులు పతకాలు సాధించారు. ఏడు బంగారు తొమ్మిది వెండి 13 కాంస్య పతకాలతో సహా భారత బృందం మొత్తం 29 పతకాలు సాధించి పట్టికలో 16వ స్థానంలో నిలిచింది. ఫ్రాన్స్ నేషనల్ స్టేడియంలో ఈ ముగింపు

కార్యక్రమం జరగనుంది. అనేక సంగీత నృత్య కార్యక్రమాలు ప్రముఖుల ప్రసంగాలు ముగింపు ఉత్సవంలో చోటుచేసుకోనున్నాయి.

NSD

**TRIPTI EP-I 08.09.2024**

**EVE CROWN PRINCE- VISIT**

The Crown Prince of Abu Dhabi Sheikh Khaled bin Mohamed bin Zayed Al Nahyan arrived in New Delhi this evening on a three day visit to India. He was received at the airport by Union Minister for Commerce and Industry, Piyush Goyal and accorded a ceremonial welcome. This is his first visit to India as the Crown Prince of Abu Dhabi. Crown Prince is accompanied by several UAE Ministers and a business delegation. He will meet Prime Minister Narendra Modi tomorrow and hold discussions on a wide range of areas of bilateral cooperation. The Crown Prince is also scheduled to call on President Droupadi Murmu and visit Rajghat to pay tribute to Mahatma Gandhi. On Tuesday, Sheikh Khaled bin Mohamed bin Zayed Al Nahyan will visit Mumbai to participate in a Business Forum, in which business leaders from both the countries will participate. In recent years, the Comprehensive Strategic Partnership between India and UAE has deepened in a wide range of areas including political, trade, investment, connectivity, energy, technology, education and culture. The visit of Crown Prince will further reinforce strong India-UAE bilateral relations and open avenues for partnership in new and emerging areas.

**<><><> Anand 1744**

**TRIPTI EP-I 08.09.2024**

**DEFENCE-CORE PROGRAMME**

The Headquarters Integrated Defence Staff will conduct maiden Combined Operational Review and Evaluation Programme for officers of Tri-Services in Delhi from tomorrow. The five-day development cum orientation programme has been designed for Major General and equivalent officers from the three services, along with officers from the Ministries of Defence, External Affairs, and Home Affairs. The programme will include strategic planning, duly anticipating and preparing for future threats, challenges and conflicts. It also aims to foster jointness and integration among different services to create a detailed understanding of the operational environment. It will comprise panel discussions and lectures by thirty eminent speakers and subject matter experts from varied fields, curated around a unique theme each day.

**<><><> BHANU/SUPARNA/1557**

**TRIPTI EP-I 08.09.2024**

**EVE ISTS CONFERENCE**

To generate awareness and fight against the challenges of the Transplant surgeries

in the country, the Indian Society of Transplant Surgeons (ISTS) is hosting a two-day conference at AIIMS New Delhi. The objective of the conference, which is concluding today, is to foster participation among transplant surgeons across different specialties and to address the shortage of trained professionals in the field. A Special Report from our Correspondent:

***V/C SUMIT (NETIA)***

The ISTS is looking to integrate general surgeons into transplant surgery roles and provide comprehensive training to them. These roles will range from organ retrieval to transplantation, allowing them to continue their primary specialities. The Society is also looking to aid government agencies in understanding and adapting to changes in the surgical field and formulating relevant policies. The conference is aiming to develop a network connecting various State Organ and Tissue Transplant Organizations, medical colleges and trauma centres to streamline surgeon training and organ retrieval processes. Talking to the media, Professor, Department of Surgery AIIMS, V.K. Bansal said, ISTS is looking to increase the number of transplants in government hospitals and the availability of trained doctors for operations.

Through this conference, ISTS is hoping to provide a platform that can address the urgent need for skilled transplant surgeons in the country.

SUMIT SAHA FOR AKASHVANI NEWS, NEW DELHI. Sumit Saha for Parikrama.

<<<>>> **SUMIT SAHA/ 1620**

**SANJIO : SAPNA DP-I 08.09.2024**

**REV BIHAR TRAIN**

In Bihar, Islampur bound Magadh Express (Train no 20802) was split into two parts today when the coupling of the train was broken near Raghunathpur station in Buxar district. Chief Public Relations Officer of East Central Railway Saraswati Chandra said the incident occurred on the down line of Buxar - Danapur rail section between **Turiganj** and Raghunathpur stations around 11 am. Nine bogies of the train were separated from the engine in the incident. The CPRO, said no casualty or injury have been reported in the incident. A technical and accident relief team has been rushed to the spot to rectify the problem. The cause of the incident is yet to be ascertained. Meanwhile the rail operation has been affected on the down line of Buxar -Danapur rail section.

<<<>>> **DHARMENDRA/PATNA/MAIL/1413 HRS**

**ASHWINI VAISHNAW**

Information and Broadcasting Minister, Ashwini Vaishnaw has been named by TIME magazine, as one of the most influential people in the field of Technology and Artificial Intelligence. His name figures under the “Shapers” category of the list. The magazine writes, under his leadership, India is hoping to become one of the top five countries for semiconductor manufacturing in the next five years. It adds that construction has begun in several factories for the key component for modern AI systems. TIME Magazine also highlighted that the Indian educational system is catching up to produce the specialised

workforce needed for cutting-edge AI and semiconductor development.

**ASIA CUP HOCKEY**

In Asia Cup Hockey, defending champions India beat hosts China three- nil at Hulunbuir today. Sukhjeet Singh, Uttam Singh and Abhishek scored in each of the first three quarters to secure the victory in India's opening match. India will take on Japan in their next fixture tomorrow.

**<><><>**

**PARIS PARALYMPICS**

The quadrennial extravaganza, Paris paralympics 2024 will conclude late tonight. For India, this edition will be remembered as a historic milestone, as the nation achieved its best-ever medal tally. The Indian contingent secured an impressive 29 medals, including seven gold, nine silver, and 13 bronze. India have climbed to the 16th spot in the medal tally. The final ceremony will take place at France's national stadium, the Stade de France. The ceremony will feature a vibrant mix of performances, including jazz music, thematic dances, and speeches by dignitaries.